| Publication | Edition | Page No. | Date |
|---|---|---|---|
| Surya | Hyderabad | 10 | 24 June 2010 |

# మన్య ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ అవార్డులు



విలేకర్ల సమావేశంలో మాట్లాడు తున్న మన్య ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆరాధన కె మహ్నా

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : జీమ్యాట్, టోఫెల్, జిఆర్ఇ వంటి ఉన్నతస్థాయి ప్రవేశపరీక్షలకు అంతర్జాతీయంగా శిక్షణను ఇస్తున్న యుకెకు చెందిన ది ప్రిన్స్‌టన్ రివ్యూ ఇండియన్ భాగస్వామి అయిన మన్య ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ భాగస్వామ్యంతో స్కాలర్‌షిప్ అవార్డులను అందచేసింది. నగరంలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మన్య ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆరాధన కె మహ్మా, ఐఎస్‌బి అడ్మిషన్స్ డైరెక్టర్ ఎ.ఎమ్ కన్నన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్య ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆరాధన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించాలని ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనివ్వాలన్న ధక్పధంతో ఈ స్కాలర్‌షిప్ అవార్డులను అందించినట్లు తెలిపారు. దేశంలోని అన్ని మెట్రో నగరాలతోపాటు హైదరాబాద్, గుర్గావ్, ఛండీఘుర్‌లలో 20 కార్యాలయాలు ఉన్నాయని, వచ్చే ఏడాది మార్చి నాటికి కొత్తగా 8శాఖలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.